ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రజా సేవలు - ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవలు - సాధారణ పరిపాలన శాఖ – సింగల్ యూనిట్ పరిధిలోని విభాగాధికారి వరుసలో 2018-'19 ప్యానెల్ సంవత్సరమునకు పదోన్నతిపై నాన్ క్యాడర్ ప్రభుత్వ ఉప కార్యదర్శుల నియామకమునకు అర్హులైన ప్రభుత్వ సహాయ కార్యదర్శుల జాబితా – ఆమోదించడమైనది - ఉత్తర్వులు జారీ.

==========

సాధారణ పరిపాలన (అ. గో.-ఎఫ్) శాఖ

జీ.ఓ. ఎంఎస్. సంఖ్య: 38 తేదీ: 25-3-2019

క్రింది వాటిని పరిశీలించండి:

1. సాధారణ పరిపాలన(అ.గో.-ఎఫ్) శాఖ, యు.ఓ.సంఖ్య:జిఎడి01-PERS0ASML/8/2019-అ.గో.-ఎఫ్, తేదీ. 22-2-2019.
2. సాధారణ పరిపాలన(సేవలు-ఇ) శాఖ, యు.ఓ.సంఖ్య:జి.ఎ.డి.01-SERV0SERR/37/2019-సేవలు-ఇ, తేదీ. 7-3-2019.

***

ఉత్తర్వులు:

స్క్రీనింగ్ కమిటీ తేది. 7-3-2019 న జరిగిన సమావేశములో ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సర్వీస్ రూల్స్, 1998 ప్రకారం సింగల్ యూనిట్ పరిధిలోని విభాగాధికారి వరుసలో 2018-'19 ప్యానెల్ సంవత్సరమునకు పదోన్నతికి అర్హులైన ప్రభుత్వ సహాయ కార్యదర్శుల వివరములు పరిశీలించిన మీదట, ఈ క్రింది వారిని పదోన్నతిపై ప్రభుత్వ ఉప కార్యదర్శి (నాన్ క్యాడర్) పదవికి సిపార్సు చేసినది :

క్రమ సంఖ్య	అధికారి పేరు శ్రీ/ శ్రీమతి	ఆర్. పి. సంఖ్య
1	2	3
1	ఓ. హుస్సేనయ్య	ఆర్. పి. - 95
2	పి. ఎం. సుధాకర్ నాయుడు	ఆర్. పి. - 96
3	ఎస్. ఎర్మియా రాజు (ఎస్ సి)	ఆర్. పి. -97. **ఎస్ సి** (సంపూర్ణతకు చేరినది)
4	కె. పురుషోత్తమ రెడ్డి	ఆర్. పి. - 98
5	పి. బాలముని శేఖర్	ఆర్. పి. - 99
6	కె. వి. ఎన్. విజయ కుమార్	ఆర్. పి. - 100
7	షేక్. ముస్తఫా సాబ్	ఆర్. పి. - 1
8	ఎం. కాటమ రాజు	ఆర్. పి. - 2 **ఎస్ సి (మహిళ)** వీరికి వ్యతిరేకంగా పెండింగులో ఉన్న క్రిమినల్ కేసు రద్దు వరకు పదోన్నతి వాయిదా వేయవలెను.
9	టి. వేణుగోపాల్	ఆర్. పి. – 3
10	టి. నాగేశ్వర రావు	ఆర్. పి. – 4
11	కె. ఎస్. ఎన్. రాజేంద్ర ప్రసాద్	ఆర్. పి. - 5

2. ప్రభుత్వం, 2018-'19 ప్యానెల్ సంవత్సరమునకు సింగల్ యూనిట్ విభాగాధికారి వరుసలో ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవి నుండి పదోన్నతిపై ప్రభుత్వ ఉప కార్యదర్శి(నాన్ క్యాడర్) పదవిలో నియమించుటకు స్క్రీనింగ్ కమిటీ చేసిన సిపార్సుల జాబితాను పరిశీలించి, ఆ జాబితాను ఉప కార్యదర్శి(నాన్ క్యాడర్) పదవికి తాత్కాలికంగా పదోన్నతి కొరకు ఆమోదించడమైనది.

3. 2018-‘19 ప్యానెల్ సంవత్సరమునకు ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవి నుండి ప్రభుత్వ ఉప కార్యదర్శి (నాన్ క్యాడర్) పదవికి తయారు చేసిన ప్యానెల్ జాబితా కేంద్ర, రాష్ట్రములోని వివిధ న్యాయస్థానములలో ఉన్న కేసుల తుది ఉతర్వులకు లోబడి ఉండును. ఈ జాబితాలో పేరు ఉన్నంతమాత్రమున పదోన్నతికి అర్హులు కారు. ఏర్పడిన ఖాళీలకు లోబడి పదోన్నతులు ఉండును.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

సాధారణ పరిపాలన(అ. గో.-ఎఫ్) శాఖ వారికి

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి (అ.గో.).